190) కన్నడగౌళ

ప॥ చేసిననావిన్నపము చిత్తాన బెట్టుకొమ్మీ । వేసరించి యిప్పుడే నే వేడుకొంటిజుమ్మీ ॥

చ॥ ముందె నాపుణ్యఫలములు నీకిచ్చితినంటి । కందుక గోరనని సంకల్పించితిని ।
యిందు మఱచి తప్పినా యిన్ని నీకె సెలవు । నిందవేసి నన్ను నిక నేరము లెంచకుమీ ॥

చ॥ నిన్నే కాని యితరుల గొలువనొల్ల నంటి । వున్నతి బరద్రవ్యా లొల్లనంటి ।
అన్నిటా నేనే మఱి యప్పటిమాటే యందు । సన్నల నన్నందుకు నొచ్చమని దూరకుమీ ॥

చ॥ నానావుపాయాల నాడే శరణంటి । పూని నీసాకారమునే బొడగంటిని ।
నేను మత్తుడనై వున్నా నీవే తలచి తెలుపుకో । కోనేటిశ్రీవేంకటేశ కొసరించుకోకుమీ ॥